
18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 12 జనవరి 2025 | పేజీలు 11

## వైభవంగా వైకుంఠ ద్వాదశి చక్రస్నానం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో వైకుంఠద్వాదశి సందర్భంగా వైభవంగా చక్రస్నానం నిర్వహించారు. తిరుమలలో నిర్వహించే తీర్థ ముక్కోటిలలో అతి ముఖ్యమైనది శ్రీవారి పుష్కరిణి తీర్థ ముక్కోటిగా ఈ తీర్థోత్సవాన్ని వైకుంఠ ద్వాదశి నాడు నిర్వహించడం ఆనవాయితీ. శేషాచలం అడవులలో ఉన్న 66కోట్ల తీర్థాలన్నింటిలో స్వామివారి పుష్కరిణి అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. శనివారం తెల్లవారుజామున శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌ను స్వామి వారి పుష్కరిణికి తీసుకువచ్చారు. తిరుమల చిన్న జీయర్ స్వామి సమక్షంలో స్వామిపుష్కరిణి జలాల్లో అర్చకులు సుదర్శన్ చక్రత్తాళ్వార్లకు చక్రస్నానం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ శ్యామలరావు, బోర్డుసభ్యురాలు పనబాక లక్ష్మి, డిప్యూటీ ఈఓ లోకనాథం, పేష్కార్ శ్రీరామకృష్ణలు పాల్గొన్నారు.



## వడ్డీ వ్యాపారంలో కాల నాగులు



**జలగల్లా పీడిస్తున్నారు**

**అధిక వడ్డీలతో సతమతమవుతున్న సామాన్యులు**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

డబ్బు అవసరాలు అన్నవి ప్రతి ఒక్కరి జీవితంలో సర్వసాధారణం అదే సామాన్యుడికి అత్యవసరమైతే ఏమి కొనేటట్లు లేదు ఏమి తినేటట్లు లేదన్న చందంగా సామాన్యులను చూడగానే షేర్లు పెరిగినట్లు వడ్డీ రెట్లు విపరీతంగా పెంచేస్తున్నారు ఈ కలనాగులు. అధిక వడ్డిలకు అప్పు ఇస్తూ అప్పు తీసుకున్న వారికి పగలే చుక్కలు చూపిస్తున్న కాలనాగులపై సూర్య స్టింగ్ ఆపరేషన్ గత కాలంలో చాల అరుదుగా వడ్డీ వ్యాపారులు వుండటంతో అతి తక్కువ వడ్డీ 1, 2 రూపాయల వడ్డీకే అప్పులు ఇచ్చే వారు తక్కువ వడ్డీ కావడంతో అప్పు తీసుకున్న వారు కూడా సకాలంలో అప్పు తిరిగి ఇచ్చే వారుకాలక్రమేనా సందుకొక వడ్డీ వ్యాపారి పుట్టుకు రావడంతో వారి ఆగడాలకు అదుపులేకుండా పోయింది. ప్రభుత్వ ఉద్యోగి, వ్యాపారస్తుల నుండి కూలి పని చేసుకొనే వారి వరకు వడ్డీ వ్యాపారం సాగిస్తున్నారంటే ఏ స్థాయిలో వడ్డీ వ్యాపారం సాగుతుందో అర్థమవుతుంది. చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం పరిసర ప్రాంతాలలో కాల్ మనీ మాఫియా ఆగడాలు రోజు రోజుకు శృతి మించిపోతున్నాయి. వారపు వడ్డీ, నెలవడ్డీలంటూ రూ.10ల నుండి రూ.20ల వరకు వడ్డిలకు అప్పు ఇస్తూ తీసుకున్న అప్పుకు వడ్డీ, చక్రవడ్డీలు వసూలు చేస్తూ ప్రజల రక్తాన్ని పీల్చేస్తున్నారు ఈ కాలనాగులు. బాధితుల అవసరాన్ని బట్టి నూటికి రూ.10 నుంచి 20రూపాయల వరకు వడ్డీ వసూలు చేస్తున్నారు. సకాలంలో వడ్డీ చెల్లించకుంటే చక్రవడ్డీల పేరుతో ఆస్తులు రాయించుకుంటున్న సందర్భాలు కూడా లేక పోలేదు. కొందరు వ్యాపారులైతే హద్దులు దాటి అప్పు తీసుకున్న మహిళలను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాల్ మనీ బాధితుల నుంచి

మిగతా 2లో

### జిలాలో 20 సూత్రాల కార్యక్రమాలను

## పటిష్టంగా నిర్వహించాలి

**అభివృద్ధి లక్ష్యసాధనలో వందశాతం ఫలితాలు సాధించాలి**

**20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన 20 సూత్రాల కార్యక్రమాల అమలుపై ఇరవై సూత్రాల కార్యక్రమాల చైర్మన్ లంకాదినకర్ తిరుపతి జిల్లాలో కేంద్ర ప్రయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, తిరుమలకు విచ్చేసే భక్తులకు, పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్మార్ట్ సిటీగా తిరుపతి అభివృద్ధిపై కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్‌తో కలసి సమీక్ష నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం వికసితభారత్ 2047 – ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష స్వర్ణాంధ్ర 2047లక్ష్యంతో పనిచేస్తేనే తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ప్రస్తుత సవాళ్లను అధిగమించి విజయవంతంగా వికసిత తిరుపతి రూపుదిద్దవచ్చునన్నారు. సమీక్షలో ఉపాధిహామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, గతంలో జరిగిన అవకతవకలు, ప్రస్తుత అమలు తీరుపైన, జిల్లాలో గ్రామాలలో ప్రతి గృహానికి సురక్షిత తాగు నీరు ఇచ్చే సంకల్పంతో జల్‌జీవన్‌మిషన్ అమలు తీరుపై తిరుపతి పట్టణంలో అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0లక్ష్యాలను మరియు స్మార్ట్ సిటీ నిధుల వినియోగం పైన, గ్రామీణసడక్ యోజన, లక్ పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పీఎం సూర్యఘర్, కుసుమ్, పీఎం ఆవాసయోజన, పీఎం విశ్వకర్మ, పట్టణ అభివృద్ధి నిధుల వినియోగ ప్రణాళిక, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు పర్యాటక రంగ, పారిశ్రామికీకరణ అభివృద్ధి అంశాల వారిగా కలెక్టర్ అధికారులతో సమీక్ష చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఉపాధి హామీలో మెటీరియల్ కాంపోనెంట్ 194 కోట్లలో ఇప్పటివరకు 80 కోట్లు మాత్రమే వ్యయం అయినందున నిధులు మురిగి పోకుండా ప్రణాళికబద్ధంగా ఖర్చు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అలాగే గత 5 సంవత్సరాలు ఉపాధిహామీ నిధులను నిబంధనలకు వ్యతిరేకంగా ఖర్చు చేసిన వివరాలు ఇవ్వవలసినదిగా అధికారులను చైర్మన్ ఆదేశించారు. గత 5 సంవత్సరాలు జల్ జీవన్ మిషన్ దీర్ఘకాలిక నీటి వనరుల లభ్యత లేకుండా గత ప్రభుత్వంలో పనులు చేయడం వల్ల ప్రధాని నరేంద్ర మోదీ గారు నిర్దేశించిన లక్ష్యాలు జిల్లా చేరుకోలేక పోయిందని, నిధులు దుర్వినియోగం జరిగిందని

మిగతా 8లో



## సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**ముఖ్యమంత్రి పర్యటనలో భద్రత కట్టుదిట్టంగా ఏర్పాట్లు ఉండాలి**

**ఇన్‌ఛార్జ్ ఎస్పీ మణికంఠ చందోలు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు తిరుచానూరు సమీపంలో ఎజి అండ్‌పి సంస్థ వారు వినియోగదారులకు ఏర్పాటు చేసిన పి.ఎన్.జి గృహ గ్యాస్ కనెక్షన్లను ప్రారంభించేకార్యక్రమంలో తాజ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సిఎన్జి ఆటో, ఎల్సివి వాహనాలను జెండా ఊపి ప్రారంభించి, సహజవాయు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎలిమెంట్స్ ఏపీలో ప్రారంభించే కార్యక్రమంలో సీఎం హాజరుకానున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటి లోపాలకు తావివ్వరాదని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయంలో సిఎం పర్యటన ఏర్పాట్లపై (ముందస్తు భద్రత లైజన్) కలెక్టర్

మిగతా 2లో

### తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జ్ ఎస్పీగా

## మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఇంచార్జ్ ఎస్పీగా వి.ఎన్.మణికంఠ చందోలు శనివారం ఉదయం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. గత రెండు రోజుల క్రితం తిరుమల తిరుపతి దేవస్థానం వైకుంఠ ద్వారా దర్శనార్థం టిక్కెట్ల పంపిణీ చేస్తున్న తరుణంలో జరిగిన సంఘటనలో 6మంది మృతి చెందిన కారణంగా రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడును బదిలీ చేసింది. ఇందులో భాగంగా చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలుకు అదనపుబాధ్యతలు అప్పగిస్తూ తిరుపతి ఇన్చార్జి ఎస్పీగా బాధ్యతలు నిర్వహిం చవలసిందిగా డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశించారు.



## నారావారిపల్లిలో ఏటీఎం ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి, స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకటమణి ప్రసాద్ (నాని) ప్రారంభించా రు. శనివారం ముఖ్యఅతిథిలుగా హాజరైన నారా భువనేశ్వరి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, మోడల్ పైలెట్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ సుశీల దేవిలను బ్యాంకర్స్ ఘన స్వాగతం పలికారు. చంద్రగిరి మండలం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారిపల్లి పరిసర గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి మోడల్ పైలట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే స్థానిక గ్రామాల ప్రజలకు ఆర్థిక లావాదేవీలు నిర్వహించేందుకు యూనియన్ బ్యాంక్ అధికారులు నారావారిపల్లెలో ఏటీఎంను ఏర్పాటు చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంను నారా భువనేశ్వరి, ఎమ్మెల్యే పులివర్తి నానిలు ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం వేదపండితులు నారా భువనేశ్వరి,ఎమ్మెల్యే పులివర్తి నానిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థిని విద్యార్థుల సమ్మేళనం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారనం పూర్వపు విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అలుమిని సెల్, అలుమిని అసోసియేషన్ అఫ్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ గూడూరు (ఎ.ఎ.ఎన్.ఇ.సి.జి.) ఆద్వర్యంలో నిర్వహించారు. ఇందులో దాదాపు 100మంది పూర్వపు విద్యార్థులు హాజరయ్యారు. నారాయణ కళాశాల కళాశాల డైరెక్టర్ డా.దత్తాత్రేయ శర్మ, డీన్ డా. విశ్వక్సేన రెడ్డి, ప్రిన్సిపాల్ డా.వి.రవి ప్రసాద్‌లు విద్యార్థులను అబినందించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులతో పరస్పరం మంచి భవిష్యత్తుకు మరియు భవిష్యత్తులో ఏమార్గాన్ని ఎంచుకోవాలో పలు సలహాలు సూచనలు చర్చించుకున్నారు. జూనియర్ల మెరుగైన భావిష్యత్తుకు తమ వంతు సహాయం తప్పక ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు, వివిధ విభాగాధిపతులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ బాధ్యతగా జూనియర్లకు నైపుణ్యాలు, మెళకువలు సూచించారని, పూర్వ విద్యార్థులు పలు సంస్థలలో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగాను, మ్యానజేర్లగాను, మానవ వనరుల శాఖలలో ఉద్యోగాస్తులుగా ఉన్నారని తెలిపారు.

**కళాశాలలో "సంక్రాంతి సంబరాలు...** నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరులో హాబీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఎగరవేయు పోటీలు' మరియు 'వంటల పోటీలు సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని నిర్వహించారు. యువతకు మన సంప్రదాయం మరియు సాంస్కృతికి సంబందించిన కార్యకలాపాలలో, క్లబ్ సభ్యులు ప్రతిభ కనబరించేందుకు అవకాశం కల్పించారు. పోటీలలో గెలుపొందినవారికి ప్రథమ, ద్వితియ, తృతీయ బహుమతిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. వి. రవి ప్రసాద్ అందజేసారు. విద్యార్థులు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పొంగళ్ళు చేసి ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు పంచిపెట్టారు. పండగ వైభవాన్ని తలపించేలా రంగవల్లులు, గొబ్బెమ్మలు పెట్టి, భోగి మంటలు వేశారని, సందడిగా గాలిపటాలు ఎగరవేసి, పొంగలి పొంగించి సంక్రాంతి పండుగ ఉత్సవంలా చేసుకున్నారని కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కొండా రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థి స్వచ్ఛంద సేవకులు (స్టూడెంట్ వాలంటీర్స్) దిగ్విజయంగా నిర్వహించారు.

## పట్టణంలో గొబ్బెమ్మ గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా గొబ్బెమ్మ ఉత్సవ విగ్రహాన్ని పలు రకాలు పుష్పాలతో శోభామయంగా అలంకరించి విశేష పూజల నిర్వహించి దీప దూప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గొబ్బెమ్మ నగరోత్సవాన్ని కనులపండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఆలయ అధికారులు. సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.





## వీధిలైట్ల ఏర్పాటు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంగళపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎప్పుడైనా లైట్లు మలగడం లేదని సర్పంచ్ నాగరత్నమ్మ దృష్టికి తీసుకొని వెళ్తాము. ఆవిడ వెంటనే పరిష్కారం చేస్తారని గ్రామస్తులు తెలిపారు.

## త్రైత సిద్దంత భగవద్గీత గ్రంధ ప్రచారం

**వాకాడు, మేజర్‌న్యూస్:** త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి, హిందూ జ్ఞాన వేధిక నెల్లూరు వారి ఆధ్వర్యంలో శనివారం మండంలోని పలు గ్రామాలలో త్రైత సిద్దంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి, హిందూ జ్ఞానవేధిక నెల్లూరు అధ్యక్షులు సురమౌళి మాట్లాడుతూ రాబోవు ఉత్తరాయణం, భోగి, సంక్రాంతిని పురస్కరించుకుని వాటి విశిష్టతను నేటి తరానికి తెలియజేయడానికి వాకాడు మండలం కల్లూరు, సిద్దిగుంటపాళెం, పల్లిపాళెం, ముట్టెంబాక, కల్లూరు కొత్తపాళెం, సాయిబులపాళెం, దుర్గవరం, గొల్లపాళెం, గూండ్లు, తూపిలిపాళెం, బూడిదలవాగు, కొండూరు అందలమాల గ్రామాల్లో పర్యటించి త్రైత సిద్దంత భగవద్గీత ప్రచారం చేయడం జరిగిందన్నారు. మరో 8 రోజులు పాటు తమ ప్రచార రథం మండంలో పర్యటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



## వైసీపీ మండల అధ్యక్షుడిగా కిషోర్ యాదవ్



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షుడిగా ఓట్టురు కిషోర్ యాదవ్‌ను కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. కిషోర్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నాయుడుపేట మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్యకు పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజీతరువాయి)



ఇంఛార్జి జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేటి మద్యాహం 3.30గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారని, అనంతరం రోడ్డు మర్గాన బయలుదేరి తిరుచానూరు సమీపంలోని వినియోగదారుల గృహానికి సాయంత్రం నాలుగు గంటలకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన పి.ఎన్.జి గృహ గ్యాస్ కనెక్షన్లను ప్రారంభించి, సదరు కుటుంబంతో మాట్లాడుతారని తెలిపారు. సాయంత్రం 4.25 గం.లకు తాజ్ హెూటల్ చేరుకుని అక్కడ ఏర్పాటుచేసిన సిఎన్ జి ఆటో మరియు ఎల్సివి వాహనాలను జెండా ఊపి ప్రారంభించి, సహజవాయు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎలిమెంట్స్ ఏపీ నందు ప్రారంభించే కార్యక్రమంలో హాజరు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం సాయంత్రం 5.55గం.లకు నారావారిపల్లికి బయలుదేరుతారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా వైద్యఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్‌రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, నిరంతరాయ విద్యుత్ తదితర ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు రవి మనోహరాచారి వెంకటరావు, శ్రీనివాస రావు, ఆర్డీఓ కిరణ్మయి, రామ్మోహన్, జిల్లా అధికారులు, విమానాశ్రయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారంలో కాలనాగులు

(మొదటి పేజీతరువాయి)

నిర్వాహకులు బలవంతంగా భూములు లాక్కోవడం, డబ్బులు తీసుకోవడం, అధిక వడ్డీని వసూలు చేయడం తో పాటు మరికొన్ని సార్లు బౌతికంగా కూడా దాడులకు పాల్పడుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి.ఆడవారు సైతం వడ్డీ వ్యాపారంలో రానిస్తున్నారంట్టే వడ్డీ వ్యాపారం ఏ రేంజ్‌లో సాగుతుందో అర్ధమవుతుంది. అదిక వడ్డిలకు అప్పు తీసుకున్నా వారు సకాలంలో చెల్లించలేక అప్పు ఇచ్చిన వారి నుండి గౌరవ మర్యాదలు పోగొట్టుకుంటూ తనువు చాలించిన సందర్భాలు లేక పోలేదు .చౌడేపల్లి మండలంలోని చుట్టుప్రక్కల ప్రాంతాలలో జగనన్న కాలని లబ్ది దారులకు ఇండ్ల పట్టాలు రావడంతో సకాలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్నా అధికారుల ఆదేశానుసారంతో అదిక వడ్డిలకు నిలయంగా మారింది. వడ్డి వ్యాపారులను ప్రశ్నించే వారు లేక వారి అవసరాలకు తీసుకున్నామన్న గౌరవంతో అప్పు ఇచ్చిన వారు మాన మర్యాదలు తీసేసి, భౌతిక దాడులకు పాల్పడిన మౌనంగా ఉండటమే వడ్డీ వ్యాపారస్తులకు ఆయుధంగా మారింది. ఇంకేముంది వారి అదిక వడ్డీ వ్యాపారానికి అడ్డు అదుపులేకుండా పోయింది. ఖాళీ ప్రామిసరి నోటు, ఖాళీ చెక్కులను తీసికొని అధిక వడ్డీలు ఇవ్వక పోతే కేసులు పెడతామని లేక కోర్టులో వేస్తామని బ్లాక్ మెయిల్ లకు పాల్పడుతూ రాక్షస ఆనందాన్ని పొందుతున్నారు ఈ కాలనాగులు .ఇచ్చిన అప్పు ఒకటైతే వడ్డిలకు వడ్డీలు ,చక్ర వడ్డీలు వేసి మరి ఎక్కువ మొత్తం లో ప్రామిసరి నోటు లోను , ఖాళీ చేక్కులోను రాసుకోవడం ఆపైన కేసు పెట్టడమో ,లేదా కోర్టులో వేయడమో జరిగిన సందర్భాలు లేక పోలేదు. అదిక వడ్డిల పేరుతో ఎవరు కూడా తనువు చాలించక ముందే ఉన్నత అధికారులు అదిక వడ్డిలపై విచారణలు జరిపి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

## ప్రతిభగల క్రీడాకారులుగా రాణించాలి




**వాకాడు, మేజర్‌న్యూస్:** ప్రతిభగల క్రీడాకారులుగా క్రీడల్లో రాణించాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు అన్నారు. శనివారం వాకాడు గ్రౌండ్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంటు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ లీడర్ చరణ్ రెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు, కేవీసీ క్రిస్టియన్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ దినకర బాబు, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, అరుణ్ కుమార్, పాల్గొన్నారు. గాయం శ్రీనివాసులు మాట్లాడుతూ వాకాడు లో 2025 సంక్రాంతి సందర్భంగా వీపీల్ క్రికెట్ టోర్నమెంట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మీద పెట్టడం అభినందనీయమన్నారు, ఈ వీపీల్ క్రికెట్ టోర్నమెంట్ గత నాలుగు సంవత్సరాలు నుండి జరిపించడం పట్ల ఆర్గనైజర్లను అభినందిస్తు న్నారు. గెలుపొందిన మొదటి బహుమతి ఒకలక్ష, ద్వితీయ బహుమతి 50,000, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బెస్ట్ బ్యాట్స్మెన్‌కు సైకిల్ బహుమతి, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బెస్ట్ బౌలర్‌కు సెల్ బహుమతి, బెస్ట్ ప్లేయర్కు షూస్, అదేవిధంగా ఎప్పటికప్పుడు ఆడుతున్న క్రికెట్లో ప్రతిభా కనబరిచిన ఆటగాళ్లకు బహుమతులు ఉంటాయని ఆర్గనైజర్స్ తెలిపారు. అనంతరం ఆటగాళ్లను నాయకులకు పరిచయం చేశారు.

## రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి : ఎస్ఐ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని పలమనేరు ఎస్సై స్వర్ణతేజ సూచించారు. వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వారి కుటుంబాలు అనాధలుగా మిగులుతున్నారని ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడినప్పుడు సంబంధించిన తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలు పట్టుబడినప్పుడు సీజ్ చేస్తామని తెలిపారు. మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయ్యోద్దని జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. మండలంలో గంజాయి రవాణా,గంజాయితాగేవారి పేరు తమకు చెప్పినట్లయితే మత్తు పదార్థాలపై సమాచారం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని కావున మాకు సమాచారం అందించాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలాన్నారు.

## దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చేడిమాల గ్రామంలో శనివారం రాజినేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు అద్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టు వ్యవస్థాపకులు రాజినేని శ్రీనివాసులు నాయుడు చేతులమీదుగా పదిమంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు,



36 మందికి కంటి అద్దాలు అందజేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ తమ ట్రస్టు అద్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. దివ్యాంగులు పనులు చేసేందుకు ట్రై సైకిళ్ళు అవసరమని భావించి పంపిణీ చేశామని తెలిపారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు డాక్టర్ అనూబ్ బాబు, ట్రస్టు ప్రతినిధులు చంద్రశేఖర్ నాయుడు, రామయ్య నాయుడు, భాస్కర్, బాబు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రులు ఊరేగింపు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం కేంద్రంలో ఆంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో



శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీతా సమేత శ్రీరామచంద్రులు వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి ఊరేగింపు ఆంజనేయ స్వామి గుడి దగ్గర ప్రారంభమై హైస్కూల్ వీధి, సంతగేటు, బజారువీధి, మోటారు వీధుల గుండా సాగింది. అడుగడుగునా స్వామివారికి నైవేద్యంగా పులిహోర సమర్పించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ నేత బీద రవీంద్ర జన్మదినం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బిసి నాయకులు బీద రవిచంద్ర జన్మదినం సందర్భంగా పట్టణంలో రాష్ట్ర అధికారప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి ఆధ్వర్యంలో బీసీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి



గాలి చలపతినాయుడు, శ్రీకాళహస్తి మండల పార్టీ అధ్యక్షులు కామేష్‌యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు బాలాజీ, పార్లమెంట్ బీసీ కార్య నిర్వాహ కార్యదర్శి ఎంఎస్.రెడ్డి. పార్లమెంటు యువత అధికార ప్రతినిధి రాఘవ యాదవ్. నియోజకవర్గ బీసీ అధ్యక్షులు దొరై రాజ్ రెడ్డి. ప్రధానకార్యదర్శి మునిరాజా యాదవ్. మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య. నాయకులు రమేష్‌నాయుడు, సుబ్రహ్మణ్యం, గోపాల్‌రెడ్డి, రవియాదవ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## జాతీయ జట్టుకు ఎంపికై మంచి పేరు తేవాలి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పలాసలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలలో విజయం సాధించి జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రాష్ట్ర స్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు బయలుదేరిన ఉమ్మడి నెల్లూరు జిల్లా టెన్నికాయిట్ జట్టుకు శుభాకంక్షాలు తెలిపి



జాతీయ పోటీలకు ఎంపికై జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బండి శ్యామసుందర రావు (మయూరి శ్యామ్ యాదవ్) ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పైడి కోటేశ్వర రావు, జాయింట్ సెక్రటరీ భాస్కర్‌లు పాల్గొన్నారు.

## నేదురుమల్లి అనుచరుడు హఠాన్మరణం



**చిట్టమూరు. మేజర్‌న్యూస్:** నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు అద్దెపూడి గ్రామానికి చెందిన దివంగత జిలకర రమణయ్యకుమారుడు, వైసీపీ నాయకులు జిలకర శ్రీనివాసులు (50) శనివారం ఉదయం హఠాన్మరణం పొందారు. స్థానికులు, బంధువుల కథనం మేరకు బుధవారం సాయంత్రం వరకు పొలం పనులు చేసుకుని ఇంటికి వచ్చిన ఆయన రాత్రి ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో హుటాహుటిన చెన్నైలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. బ్రెయిన్‌లో రక్తం గడ్డకట్టిందని ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించడంతో గురువారం శస్త్రచికిత్స చేయగా, శనివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం అద్దెపూడిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** యువత క్రీడా రంగంలో రాణించినప్పుడే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తుందని తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి పేర్కొన్నారు. చిల్లకూరు మండలం ఓడూరు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ని శనివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో భాగంగా ఓడూరు, తీపనూరు యూత్ ఆధ్వర్యంలో క్రికెట్‌పోటీలు ప్రతి ఏటా నిర్వహిస్తుండడం అభినందనీయమని తెలిపారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం, మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ పట్నం సుమన్, దొడ్డగ చంద్ర, గుండుబోయిన వెంకటసు పాల్గొన్నారు.



## గోకులం పాడిరైతులకు వరం

### ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గోకులం షెడ్డు పథకం పాడి రైతులకు వరం లాంటిదని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చెప్పారు. శనివారం చిత్తూరు రూరల్ మండలం ముత్తుకూరు, గుడిపాల మండలం వసంతపురం పంచాయతీ పరిధిలోని పసమంద, కృష్ణ జెమ్మాపురం గ్రామాల పరిధిలోని నిర్మించిన గోకులం షెడ్డులను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. రైతులతో ఆప్యాయంగా మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గోకులంలోని పశువులకు మేత తినిపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం రైతులకు, పాడి రైతులకు ఉపయోగకరమైన ఒక్క మంచి పనిచేయలేదని నాడు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథ



కాలు పక్కన పెట్టారన్నారు. గోకులం షెడ్డుల నిర్మాణాల వల్ల శుభ్రత పెరిగి, పశువుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, పాల దిగుబడి పెరుగుతుందన్నారు. ఇలాంటిమంచి కార్యక్రమాన్ని అమలు చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందన్నారు. రూరల్ మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎపీడీ సుబ్రహ్మణ్యం, పశువైద్యాధికారి శివరాజన్, ఏఓ వేణుగోపాల్, ఏపీవో రెడ్డమ్మ, పార్టీ నాయకులు శశికర్‌బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, గుడిపాల మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎవో మాధవి, పశువైద్యాధికారి సాయి సుధా, ఎపీఓ శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు సుబ్బానాయుడు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ఉమ్మడి పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## హిందూ శ్మశాన వాటికలో శ్రమదానం

### దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది ఒడ్డున స్మశాన వాటిక కంపచెట్లతో చెత్తా చెదారులతో నిండి పోయి కాలు పెట్టడాని కి కూడా వీలుగాని దుర్భర పరిస్థితి నెలకొంది.



శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం యువత శ్రమదానంతో నదిని హిందూ స్మశాన వాటికను పరిశుభ్రం చేసే పనులకు నడుంబిగించారు. సంక్రాంతి పర్వదినం నా పెద్దలకు పూజలు నిర్వహించాల్సి ఉండడంతో శ్రమదానంతో ఆ పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో పవిత్రమైన స్వర్ణ ముఖి నది ఒడ్డున హిందూ స్మశాన వాటిక సమీపంలో నది ఒడ్డున కంట చెట్లు పెరిగిపోయి చెత్తాచెదారాల పేరుకుపోయి అక్కడ ఉన్న సమాధులు చుట్టూ అపరశుభ్రవాతావరణ పరిస్థితులతో అధ్వానమైన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిని చూసిన స్థానికులు సంక్రాంతి పర్వదినాన తమ పెద్దలకు సమాధుల వద్ద ఎలా పూజలు చేయా లంటూ ఆవేదన చెందారు. ఈ పరిస్థితిని తెలుసుకున్న శ్రీకాళహస్తీ శ్వరస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్పందించి స్థానిక యువకులను ప్రోత్సహించి శ్రమదానంతో హిందూ స్మశాన వాటికను పరిశుభ్రం చేయించే పనులకు నడుం కట్టారు. దేవస్థానం. ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోయినా యువత నడుం కట్టి నదితో పాటు శ్మశాన వాటికను పరిశుభ్రం చేసే పనులు చేపట్టడంపై స్థానికల్లో హర్షం వ్యక్తం అవుతుంది. యువతను ప్రోత్సహించి శ్రమదానం చేసేలా చేసిన దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పలువురు అభినందించారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా క్యాటిల్ షెడ్లు ఏర్పాటు

### ఎమ్మెల్యే ఎన్.విజయశ్రీ

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా పశుసంవర్ధక శాఖ సౌజన్యంతో పశుసంపద ఉన్న ప్రతి యజమానికి క్యాటిల్ షెడ్ ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సూచించారు. ఆమె దొరవారిసత్రం మండల పరిధిలోని ఏకొల్లు గ్రామంలోని బందిలి. కస్తూరమ్మ నిర్మించుకున్న గోశాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా శనివారం ప్రారంభోత్సవం



జరిగింది. ఆమె మాట్లాడుతూ గోశాలలే కాకుండా, రైతులకు ఉన్న మేకలు, గొర్రెలు సంపద సంరక్షణ కోసం కూడా షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో 12గోశాలలు మంజూరైనట్లు చెప్పారు. ఈ నిర్మాణాల ద్వారా పశు సంపద ఎండ వేడిమికి గురికాకుండా, వర్షంలో తడవకుండా అనారోగ్యాల బారిన పడకుండా ఈ గోశాలల నిర్మాణాలు ఎంతో ఉపయోగకరమన్నారు. 100% సబ్సిడీ కింద ఈ పథకం కింద లబ్ధి పొందవచ్చు అన్నారు. ఎల్లప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం రైతుల పాలిట ఉపయోగకరమైన పథకాలను అమలు చేస్తూ చేయూతనిస్తుందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవర్ధన్, ఉపాధి పథకం ఏపిఓ భాస్కర్, మండల పార్టీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, పార్థసారథి, మాజీ జడ్పిటిసి శ్రీహరి రెడ్డి,ఇట్లగుంట రత్నయ్య, మాజీ ఎంపీటీసీ ఉదయ్‌కుమార్, కిషోర్ నాయుడు, రవీంద్ర నాయుడు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డె ఓబన్న 218 జయంతి వేడుకలు

### ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని సుజ్ఞానంద ఆశ్రమంలో వడ్డెర కుల సంఘం చే వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ,ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం పాల్గొని మాట్లాడుతూ 1857 సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారు. 1857కు ముందే తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వడ్డే ఓబన్న పోరాడారు. 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహా రెడ్డితో కలిసి వీరోచిత పోరాటం – బ్రిటీష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న పోరాడారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన సంధర్బంగా ప్రధాని నరేంద్ర మోడీకీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకీ, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంత్రి సబితమ్మకీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్, జనసేన నేత నరేష్, క్లస్టర్ ఇంచార్జ్ రవి,రాష్ట్ర నేత గోపీనాథ్, వడ్డే కుల సంఘం అధ్యక్షులు మాధవన్, బాలు, కె.వి.శ్రీనివాసులు, కృష్ణయ్య,బెటప్ప, రోహిత్, సుబ్రమణయం బాలు రవి చలపతి జయరాం రామచంద్ర కృష్ణప్ప చెంగప్ప తదితరులు పాల్గొన్నారు.



# వడ్డే ఓబన్న దేశభక్తి అనిర్వచనీయం

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** వడ్డెర ఓబన్న దేశభక్తి అనిర్వచనీయమని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. శనివారం వడ్డెర ఓబన్న 218వ జయంతి వేడుకలను వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రవీంద్ర రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అది ఇందులో భాగంగా కొలత నగరం లోని స్థానిక గాంధీ విగ్రహం నుంచి మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీఆర్ విగ్రహాల సర్కిల్లు, ఎమ్మెస్సార్ సర్కిల్ మీదుగా స్థానిక నాగయ్య కళాక్షేత్రం వరకు వడ్డెరల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న చిత్రపటాన్ని మేళ తాళాలు డప్పు వాయిద్యాల మధ్య ఘనంగా ఊరేగింపుగా తీసు కెళ్లారు. అనంతరం నాగయ్య కళాక్షేత్రంలో ఏర్పాటుచేసిన సమావే శంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మో హన్ వడ్డెర కులస్తులను గూర్చి ప్రసంగించారు. వడ్డెర ఓబన్న గొప్ప స్వాతంత్ర సమరయోధుడని, నాటి స్వాతంత్ర సమర ఉద్యమంలో బ్రిటీష్ వారిని గడగడలాడించిన మహోన్నత వ్యక్తి అని ప్రశంసించారు. అదేవిధంగా వడ్డెర కులస్తులు సైతం తమ కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తూ ఇతరులపై ఆధారపడకుండా జీవించే వారిని పేర్కొన్నారు. అలాంటి వడ్డెర కులస్తుల సమస్యలను తాను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా కొన్ని ఏళ్ల తరబడి వడ్డారులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని తప్పకుండా రానున్న శాసనసభలో ప్రస్తావించి తీర్మానం ఆమోదింప చేసేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆదరణ పథకం ద్వారా వడ్డెర్ల కులస్తులందరికీ పనిముట్లు పంపిణీ తో బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన అందరికీ సబ్సిడీ రుణాలను మంజూరు చేయించి వడ్డారులు ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకుధనవంతు ప్రయత్నం చేస్తా ఉన్నారు. వడ్డెరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రవీంద్ర రాజు మాట్లాడుతూ తమ కులానికి చెందిన అనేకమంది వడ్డారులు చేతి వృత్తులపై ఆధారపడి వస్తున్న అరాకుర ఆదాయంతోనే తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ కులస్తులను ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తమను ఆర్థికంగా ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, చూడ చైర్మన్ కటారి హేమలత, వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు గుర్రప్ప, పూతలపట్టు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, జిల్లా యూత్ అధ్యక్షులు హరిబాబు, కార్యదర్శి రుద్రయ్య, ఈసీ మెంబర్ మురళి, మహిళా అధ్యక్షురాలు కుసుమ, కార్యదర్శి సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో
# టీడీపీ శాశ్వత సభ్యత్వం పొందిన ఎజి కిషోర్

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ ' ఎన్. విజయశ్రీ నివాసంలో తెలుగుదేశం పార్టీ యొక్క శాశ్వత సభ్యత్వం ఒక లక్ష రూపాయిలతో ఎమ్మెల్యే సమక్షంలో సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎ 'జి ' కిషోర్‌తో సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో 5 వ వ్యక్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుదాకర్ రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, అలవల శ్రీనివాసులు, రాయపాటి రాజేంద్రప్రసాద్, చెన్నం శ్రీనివాసులు, సి. రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బొజ్జల ఇంటికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అనంతపురం జిల్లా సింగనమల శాసన సభ్యులు శ్రావణిని బొజ్జల బృందమ్మ. శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిని సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

# టీడీపీ నేత రవీంద్రబాబుకు ఎమ్మెల్యే బొజ్జల పరామర్శ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలరు టిడిపి నాయకులు రవీంద్రబాబును శనివారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరామర్శించారు. రవీంద్రబాబు సతీమణి శ్రీదేవి ఇటీవల గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. శ్రీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరుకున్నారు. కర్మ క్రియలకు తాను హాజరవుతానని రవీంద్రబాబు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. శాసనసభ్యులు వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ధనుంజయలు నాయుడు, శ్రీకాళహస్తి పాల సొసైటీ మాజీ చైర్మన్ మునిరాజు నాయుడు, శ్రీకాళహస్తి జడ్పిటిసి కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, లక్కమనేని మధుబాబు, శోభన్ నాయుడు, బాలాజీ రెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# గోకులాలతో బలహీన వర్గాల్లో ఆర్థిక ప్రగతి

**- పూతలపట్టు నియోజవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్**

**యాదమరి, మేజర్‌న్యూస్:** వ్యవసాయానికి అనుబంధంగా పసువులకు చేయూత అందించి పాడి పరిశ్రమలకు ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం గోకులాలను (పశువుల షెడ్లు) ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తుందని వీటి నిర్మాణంలో బడుగు బలహీన వర్గాలు సన్న, చిన్న కారు కుటుంబాల్లో ఆర్థిక ప్రగతి కలుగుతుందని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కలిగిరి మురళీమోహన్ అన్నారు. పల్లె పండుగలో భాగంగా ఈ రోజు బంగారుపాళ్యం మండలం కీరమండ గ్రామపంచాయతీలో నిర్మించిన పశువుల షషెడ్డు, యాదిమరి మండలం 184 గొల్లపల్లి గ్రామపంచాయతీలో నిర్మించిన పశువుల షెడ్డు తవణంపల్లి మండలంలో పల్లి గ్రామపంచాయతీ నిర్మించిన పశువుల షెడ్లను ప్రారంభించారు.





# తొక్కిసలాట ఘటనపై చర్యలు తీసుకోవాలి

**- ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి టికెట్ల కోసం జరిగిన తొక్కిసలాట చాలా బాధాకరం ప్రభుత్వ వైఫల్యమే ఈ దారుణనికి కారణమన్నారు ఇది కేవలం క్షమాపణలు చెప్పి సరిదిద్దుకునే చిన్న విషయం కాదన్నారు కచ్చితంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు సంబంధంలేని అధికారులపై కంటి తుడుపు చర్యలు తీసుకున్నారు తప్ప అసలు ఈ ఘటనకు బాధ్యత వహించాల్సిన అధికారులపై మాత్రం ఎలాంటి చర్యలు లేవన్నారు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కనీసం తప్పు జరిగిందని ఒప్పుకొని క్షమాపణలు చెప్పారన్నారు చంద్రబాబు ఆ పనిచేయకుండా ఘటన వెనుక కొత్రకోనమని మళ్లీ రాజకీయం చేయాలని చూశారన్నారు ఇప్పటికైనా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైయస్సార్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డప్ప వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడి రైతులు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బొజ్జల

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** పాడి రైతులు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. తొట్టంబేడు మండలం చిన్నసింగమాలలో శనివారం మినీ గోకులం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాడి రైతుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఏపీలో వ్యవసాయం తరువాత పాడి పరిశ్రమ బాగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ పరిశ్రమను మరింత అభివృద్ధి చేయాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం మినీ గోకులాలు నిర్మించి ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పాడి రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. పాడి రైతులకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళినాయుడు, పాల సరఫరా సంఘం మాజీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, పేరం ధనుంజయనాయుడు, ఎంపీడీవో సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతికి గుంతలు లేని రహదారులు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : ఎమ్మెల్యే గురజాల

**- చిత్తూరు నియోజకవర్గంలో రూ.3.1 కోట్లతో పనులు**
**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఇచ్చిన హామీ మేరకు సంక్రాంతి కల్లా గుంతలు లేని రోడ్లను వేసి చూపించామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆరు నెలల్లోనే అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత వైకాపా పాలనలో కనీసం మరమ్మతులను నోచుకోక ప్రజలు గుంతల మయమైన రోడ్లపై ప్రయాణిస్తూ ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సత్వరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రహదారుల అభివృద్ధికి వేగంగా చర్యలు చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి కృషి ఫలితంగా సంక్రాంతి నాటికి రాష్ట్రవ్యాప్తంగా, చిత్తూరు నియోజకవర్గంలోనూ మెజారిటీ రోడ్లకు మరమ్మతులు పూర్తి చేస్తారన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో మొత్తం 18 పనులకు గాను రూ.3. 1 కోట్లు మంజూరు చేసినట్లు, ఈ నిధులతో పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్ల అభివృద్ధిపై చిత్తూరు ఎమ్మెల్యే కి ప్రత్యేక లేఖను రాశారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులను వేగవంతంచేయడంలో కూటమి ప్రభుత్వం నిబద్ధతను, చిత్తశుద్ధిని నిరూపిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చూడ చైర్మన్ కటారి హేమలత, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌కు చెందిన సాయి రాఘవేంద్ర నిర్మాణం సంస్థ ఛైర్మన్ జనార్ధన్ అనే భక్తుడు టిటిడి శ్రీ వెంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్ట్ కు రూ.10,00,116 విరాళం ఇచ్చారు. శనివారం తిరుమలలోని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు క్యాంప్ కార్యాలయంలో విరాళానికి సంబంధించిన చెక్‌ను ఆయనకు అందజేశారు.



## వైకాపా జిల్లా కార్యదర్శిగా కోటా వెంకటరమణ



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శిగా రొంపిచెర్ల మండలం బొమ్మాయ్యగారి పల్లి గ్రామ పంచాయతీకి చెందిన కోటా వెంకటరమణ ను నియమిస్తూ వైయస్సార్సీపి రాష్ట్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. కోటా వెంకటరమణ మాజీ మంత్రి పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డికి నమ్మినబంటుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. కష్టకాలంలో ఆయన కుటుంబం పై తెలుగుదేశం పార్టీ నాయకులు దాడులు చేసిన, బెదిరించిన, ఆస్తులు ధ్వంసం చేసిన భయపడకుండా ధైర్యంగా ఉన్నారు. దీనితో ఎమ్మెల్యే,ఎంపీ ఆయనకు జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి తెలియజేశారు. దీనితో కేంద్ర కార్యాలయం నుంచి చిత్తూరు జిల్లా ఉమ్మడి కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా కోట వెంకటరమణ మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిదన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని వారికి కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్సీపి పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## కెడిసి కళాశాలలో సంక్రాంతి సంబరాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. డిగ్రీ కళాశాల ప్రాంగణం అందమైన రంగువల్లులతో, సంప్రదాయ వస్త్రధారణలో, ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు, కళాశాల సిబ్బందితో సంక్రాంతి సంబరాలను ముందే వచ్చిందా అన్నట్లు కలకలలాడింది. ఈ సంబరాలకు బిసిఎన్ విద్యాసంస్థల



అధినేత బి.సి నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.భోగి, సంక్రాంతి కనుములతో ముఖ్య ఘట్టాలైన భోగిమంటలు చిన్నారులకు భోగి పళ్ళు పోయడం, పొంగలి చేయటం పశువులను పూజించడం వంటి సాంప్రదాయ పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ శాంతా నాగరాజు మాట్లాడుతూ మన దేశ సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ పాటించాలని అదేవిధంగా సంక్రాంతిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా సాంస్కృతి కార్యక్రమాలు ఉట్టి కొట్టడం వంటిది నిర్వహించారు. ఈ సంక్రాంతి సంబరాలను నిర్వహించిన వాణిజ్య విభాగ అధ్యాపకులను, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డి.సుధారాణి అభినందించారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వడ్డెర ఓబన్న యొక్క జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సీనియర్ నాయకులు సి వి రమణ వడ్డెర,యువతరం నాయకులు కే.నరేష్ వడ్డెర ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో తెలుగు నేల మీద మొదలైనప్పుడు రేనాటి వీరుడు ప్రస్తుత రాయలసీమ గడ్డమీద ఆంగ్లేయుల మీద స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి యొక్క మిత్రుడు వడ్డే ఓబన్న స్వాతంత్రోద్యమ చరిత్రలో మరపురాని వీర యోధుడి గాథ పేరు పొందారు. 1807 జనవరి 11న జన్మించారు. 1845 లో సైరా నరసింహారెడ్డి నాయకత్వంలో ఉద్యమం మొదలైంది ప్రజలు సాయుధులై నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త డాక్టర్ టి.రఘునాథ్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి, పాలయకరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు నారాయణస్వామి, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గిరిబాబు, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఎన్.ఓబులేసు, ఈ.రమేష్, ఈ.నరేంద్ర, మైనార్టీ నాయకులు సమీవుల్లా, సైఫుల్ల ఖాన్,ఎస్ మున్నా, మహమ్మద్ అలీ, అఖిల్, పి.సాయికుమార్, వి.రవి, బి.గంగాధర్ ,అప్పన్న, నాగార్జున, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుచి వాహనపై ఊరేగిన వేణుగోపాలుడు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ఉదయం తిరుప్పావై, స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు తిరుచి వాహనంపై సర్వాంగ సుందరంగా అలంకరించి వేద పండితులు మంత్రా నడుమ ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి నుంచి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్, సిబ్బంది భక్తులు మహిళలు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఘనంగా స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సేవకుడు, హక్కుల నేత వడ్డే ఓబన్న జయంతి వేడుకలను తిరుపతి పట్టణంలో ఘనంగా నిర్వహించారు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి జగన్నాథం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి వేడుకలకు తిరుపతి పట్టణ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరైనారని తెలిపారు. మొదట నాయకులు వడ్డే ఓపెన్ న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దివంగత వడ్డే గోపన్న 1807 జనవరి 11న జిల్లా సంజామల మండలం నొస్సం గ్రామంలో వడ్డె సుబ్బన్న, వడ్డె సుబ్బమ్మ దంపతులకు జన్మించారని గుర్తు చేశారు. వడ్డే ఓబన్న గ్రామ రక్షకుడిగా పనిచేస్తూ బ్రిటిష్ పాలనలో గ్రామ రక్షకులు రద్దు చేయడంతో ఓబన్న ఇంటి వద్ద గడిపేవాడు అన్నారు. అప్పట్లో బ్రిటిష్ పాలకులు దేశవ్యాప్తంగా రైతులపై పన్నుల భారం మోపడంతో చూసి సహించలేక రైతుల పక్షాన అండగా నిలబడి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం పోరాడిన వీరుడుగా గుర్తింపు తెచ్చుకున్నాడని పేర్కొన్నారు. ఓపెన్ చేసిన త్యాగాలు నేటి యువతకు మార్గదర్శకంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను




కొనసాగించి ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. అప్పట్లో వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకుల నిర్బంధాలకు తట్టుకొని ఆయన మరణించేవరకు దేశ ప్రజల కోసమే అంకితమయ్యాడని మరోసారి గుర్తు చేశారు. ఒక వ్యక్తి తిరగబడాలంటే ఎదుటి వ్యక్తులు అరాచకాలు, దౌర్జన్యాలు, పెత్తనం వివిధ వికృత శాష్టాలను చూసి జీడించుకోలేక ప్రశ్నించిన తర్వాత మార్పు రాలేదని గుర్తించిన పిమ్మట న్యాయం కోసం తిరుగుబాటు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మ, మధు, ఆదిశేషు, మల్లేష్, అమర్నాథ్, ప్రసన్న, రామారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసేదే సంక్రాంతి వేడుకలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ఎప్పటికీ చెరగని ముద్రలని సాంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసేవని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ పర్ అకాడమిక్స్ ప్రొఫెసర్ లక్ష్మయ్య అన్నారు. శనివారం వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల



ప్రాంగణంలో సెవెన్ హిల్స్ ఫార్మసి కళాశాల కొకో కోలా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి సాంస్కృతి సాంప్రదాయాలను పాత తరానికే కాకుండా నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు తెలిపారు. ప్రతి ఏడాది తమ కళాశాలలో విద్యార్థులతో సంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్నామని అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ శరవణ కుమార్ తెలిపారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా రంగొలి, ఫుడ్ కార్నివల్ మెహందీ, ఫోక్ డాన్స్, పోటీలను నిర్వహించారు. రంగోలిలో మొదటి బహుమతి గెలుచుకున్న మటమ్ తమశ్రీ, ప్రసన్నకు ప్రోత్సాహానికి అందజేశారు. ఈ సంబరాలలో కళాశాల విద్యార్థులు విద్యార్థులు, బోధన బోధన సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కోకోకోలా కంపెనీ తరపున కంపెనీ ప్రతినిధులు సుబ్బనరసయ్య, సేల్స్ మేనేజర్ గౌరీ శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యనిర్వహణ కార్యదర్శిగా రజినీకాంత్



**గుడిపాల, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శిగా మండలంలోని వసంతాపురం సర్పంచ్ ఎన్ ఎస్ రజనీకాంత్‌ను ఆ పార్టీ కేంద్ర కమిటీ శనివారం నియమించింది. అలాగే జిల్లా కార్యాచరణ సభ్యుడుగా కృష్ణ మూర్తి రెడ్డి నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భముగా పార్టీ నాయకులు రాసనపల్లి ప్రకాష్ ,మధు రాయల్, మధుసూదన్ రెడ్డిలతో పాటు పలువురు వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపిలో కష్టపడిన వారికి తగిన ఫలితం ఉంటుందని దానికి ఇవే నిదర్శనం అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందన్నారు.

## అనుమానస్పద స్థితిలో మహిళ మృతి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని ఆంజనేయస్వామి గుడి వీధిలో కాపురం ఉంటున్న కమలమ్మ 55 సంవత్సరాలు తమ ఇంటిలో అనుమానస్పద స్థితిలో మృతి చెందింది దుర్గంధం రావడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మరి ఇంటి తలుపు బద్దలు కొట్టి ఇంటిలో నుండి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. మూడు రోజులు క్రితం కమలమ్మ మృతి చెందినట్లు పోలీసులు. భావించారు ఈఘటన శనివారం మధ్యాహ్నం 12 గంటలకు వెలుగులో వచ్చింది దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు పూర్తి వివరాలు దర్యాప్తానంతరం తెలియజేస్తామని అర్బన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు.

## సంక్రాతి పండుగను సంప్రదాయంగా నిర్వహించుకోవాలి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండల ప్రజలు సంక్రాంతి పండుగను సంప్రదాయంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ సహదేవి తెలిపారు.పండుగ పేరుతో గ్రామాల్లో పేకాట, కోడిపందాలు లాంటి జూదాలు నిర్వహించడం చట్టపరంగా నేరమని, పేకాట, కోడిపందేలు ఆడిన, ఆడించిన ఆర్గనైజర్ పైన, జూద క్రీడలైన పేకాట, కోడిపందాలు ఆడడానికి స్థలం ఇచ్చిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. మండలంలో ఎక్క డైనా పేకాట, కోడి పందాలు ఎవ రైనా నిర్వహిస్తే 9440900743 నెంబర్‌కి ఫోన్ చేసి తెలియ చేయా లని, అలాగే మద్యం సేవించి ఎవరైనా గొడవలు చేసిన అలాంటి వారిపై కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందని ఆమె తెలిపారు.





## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండలంలోని తులసి నాయన పల్లి గ్రామం వద్ద వడ్డెర కులస్తులకు కేటాయించినా కమ్యూనిటి భవనం వద్ద శనివారం కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు జరుపుకోవాలని తెలపడం చాలా సంతోషకారం ఉందని అందువలన ఈ కార్యక్రమం వడ్డెర కమ్యూనిటి భవనం దగ్గర వడ్డెర కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వడ్డెర ఓపన్నకు జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు స్వాతంత్ర సమరయోదుడు వడ్డెర ఓబన్న 218 వ జయంతి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని ఆ కులస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మిసి సర్పంచ్ చెంగంరాజు, గ్రామస్తులు మొగిలి ఈశ్వర్ మరియు వడ్డెర కులస్తులు సోమశేఖర్ బాలకృష్ణ దతితరులు పాల్గొన్నారు.

## నీటి కుంటలోకి దూసుకెళ్లిన బోనుపల్లి ఆర్టీసీ బస్సు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** బ్రేక్ ఫెయిల్ కావడంతో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి నీటి కుంటలోకి దూసుకెళ్ళింది. అదృష్టవశాత్తు ప్రయాణీకులందరూ ప్రాణాలతో బయట పడ్డారు. ఈ సంఘటన తొట్టంబేడు మండలం బోనుపల్లి యానాది కాలనీ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే శ్రీకాళహస్తి పట్టణం నుంచి బోనుపల్లి గ్రామానికి 30 మంది ప్రయాణీకులతో పల్లెవెలుగు బస్సు సాయంత్రం 5.30 గంటలకు బయలు దేరింది. మరో 2 కిలోమీటర్ల దాటితే గమ్యం చేరుతామనగా బోనుపల్లి యానాది కాలనీ మలుపు వద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో బస్సు అదుపు తప్పింది. ఈ క్రమంలో కుడివైపునున్న విద్యుత్ స్థంభాన్ని ఢీ కొట్టడంతో పాటు నీటి కుంటలోకి దూసుకెళ్ళింది. బస్సు విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టే సమయంలో పెద్ద ఎత్తున శబ్దం రావడంతో సమీపంలో క్రికెట్ ఆడుతున్న యువకులు ఘటనా స్థలం వద్దకు చేరి సహాయక చర్యలు చేపట్టారు. నీటి కుంటలో బస్సు బోల్తా పడి ఉంటే పెద్ద నష్టమే వాటిల్లేది. సంక్రాంతి పండుగకు శ్రీకాళహస్తి పట్టణానికి వెళ్లి నిత్యావసర సరుకులు కొనుగోలు చేసి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో బోనుపల్లి గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## వడ్డే ఓబన్న అధికారిక జయంతి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గౌరవ స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న అధికారిక జయంతి వేడుకల సందర్భంగా తిరుపతి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన 20 సూత్రాల ప్రోగ్రాం చైర్ పర్సన్ దినకర్ లంకా, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్, డిఆర్‌ఓ నరసింహులు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి చంద్రశేఖర్, అధికారులు, బిసి సంక్షేమ శాఖ అధికారులు, వివిధ సంఘాలకు చెందిన నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో ముగ్గుల పోటీలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరులోని చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నాడు పండుగ వాతావరణంలో చాగణం ట్రస్టీ మేనేజర్ సేవా రత్నం చాగణం గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికీ నగదు బహుమతులు అందించారు.

## వారాహి గ్రూప్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



పుంగనూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని బిఎంఎస్ క్లబ్ ఆవరణంలో శనివారం వారాహి గ్రూప్ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు ఆ గ్రూప్ అధినేత హేమంత్ రాయల్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశామన్నారు ఈ ముగ్గుల పోటీలకు పట్టణంలోని 30 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేసరన్నారు ఇందులో మొదటి రెండవ, మూడవ బహుమానంతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో వారాహి గ్రూప్ మెంబర్స్ వరలక్ష్మి, రాఘవి, జయలక్ష్మి పావన, త్రిలోక్, శ్రీనిధి, మౌనిక పెద్ద సంఖ్యల మహిళలు పాల్గొన్నారు

## సరస్వతమ్మ మృతికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని నడవలూరు గ్రామం నందు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సేవా అధ్యక్షులు రాము పార్టీ సీనియర్ నేత వాసుదేవ రెడ్డి తల్లి సరస్వతమ్మ మృతికి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళి అర్పించారు. శుక్రవారం అర్ధరాత్రి సరస్వతమ్మ ఆకస్మికంగా మరణిం చడంతో ఆ విషయం తెలుసుకున్న హర్షిత్‌రెడ్డి శనివారం నడవలూరు గ్రామానికి వెళ్లి సరస్వతమ్మ మృత దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.



## నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్వామివారికి పుష్కరిణి సమీపంలో ఉన్న లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు చేశారు.

## చిత్తూరు జిల్లా వైకాపా ఉపాధ్యక్షులుగా ముజామిల్



**పలమనేరు మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కమిటీలో శనివారం చిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపాలిటీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ముజామిల్ అలియాస్( ముజ్జు)ను నియమించారు. ఈ పదవి అందించినందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, పలమనేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎన్. వెంకటే గౌడకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముజ్జు విలేకరులతో మాట్లాడుతూ.... వైయస్సార్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ఏదో ఒక రోజు మంచి గుర్తింపు తప్పకుండా వస్తుందని తెలిపారు.

# ద్విచక్ర వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి: సీఐ బాబి



**నాయుడుపేటరూరల్, మేజర్‌న్యూస్:** దొంగల విషయంలో ద్విచక్ర దారులు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ బాబి అన్నారు. నాయుడుపేట చుట్టుపక్కల బైక్ దొంగతనాలు చేస్తున్న కొంతమంది దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 9 బైకులను రికవరీ చేసిన సందర్భంగా శనివారం మధ్యాహ్నం నాయుడుపేట పోలీస్ స్టేషన్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పలుచోట్ల నుంచి వస్తున్న ఫిర్యాదుల పై ఐడి పార్టీతో కలిసి నిగా పెట్టిన తమకు శ్రీనివాసపురం పరిసర ప్రాంతాల్లో ఇద్దరు నిందితులు అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో వారిపై అనుమానంతో అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నది తామేనని ఒప్పుకున్నారని వారి వద్ద నుంచి తొమ్మిది బైక్లను రికవరీ చేశామన్నారు. వారిని నాయుడుపేట అమర గార్డెన్ కు చెందిన సమియుల్లా, అతని స్నేహితులు తమిళనాడు ప్రాంతానికి చెందిన అర్జున్‌గా గుర్తించామని మరో స్నేహితుడు రమేష్ పరారీలో ఉన్నాడని అతని వద్ద కూడా ఒక బైకు ఉందని అతన్ని కూడా త్వరలోనే పట్టుకుని ఆ బైక్ ని కూడా రికవరీ చేస్తామని తెలియజేశారు. ఈ తొమ్మిది బైకులలో నాయుడుపేట పరిధిలోని నాలుగు బైకులు ఉన్నాయని మరో ఐదు బైకులు తమిళనాడుకు చెందినవని వీరు చాకచక్యంగా అక్కడ దొంగిలించిన బైకులు ఇక్కడ తిప్పుతూ ఇక్కడ దొంగిలించిన బైకులను అక్కడ తిప్పుతున్నారని బోర్డర్ సమీపంలో ఉన్నందువలన వీరిలా తెలివిగా పోలీసుల నుంచి తప్పించుకుంటున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో బైక్ దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నాయని బైక్ దొంగల విషయంలో వాహనదారులు చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని బైకులకు హ్యాండ్ లాక్ ఒక్కటే కాకుండా ఫ్రంట్ వీలుకు కూడా అనేక రకాల లాకులు దొరుకుతాయని వాటిని ఉపయోగించి బైక్ లను జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు. దొంగలు హ్యాండ్ లాక్ ని క్షణాల్లో తొలగించగలరని ఈ వీల్ లాక్స్ ని తొలగించడం కష్టతరమని అలాంటి లాకులను ఉపయోగించి మీ వాహనాలు కాపాడుకోవాలని వాహనదారుకు విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. చాలామంది బైకులను ఇంట్లో బైక్ పెట్టుకునే స్థలం లేక రోడ్లపై వాహనాలు నిలుపుతున్నారని అలాంటివారు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పట్టణ వాసులంతా పోలీసులకు సహకరిస్తే ఇలాంటి దొంగతనాలను అరికట్టవచ్చని ఆయన తెలియజేశారు.

## వైభవంగా వడ్డెర ఒబన్న జయంతి వేడుకలు

**ఐరాల మేజర్‌న్యూస్:** స్వతంత్ర సమయోధులు వడ్డెర ఒబన్న 208 వ జయంతి వేడుకలను చిత్తూరు జిల్లా బంగారు పాళ్యం మండలం తూంపైన మిట్టూరు గ్రామంలో శనివారం ఉదయం బండా రామచంద్రయ్య ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈసందర్భంగా బండా రామచంద్రయ్య మాట్లాడుతూ చిరకాల కోరిక వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వ పరంగా జరపాలని ఎన్నో సంవ త్సరాలు ఎదురు చూస్తున్న వడ్డెర కులస్థులు కోరిక మన్నించి గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , అలాగే ఉప ముఖ్యమంత్రి గౌరవనీయులు పవన్ కళ్యాణ్, కోటమి ప్రభుత్వం పెద్దల సహకారంతో వడ్డే ఓపెన్ జయంతిని ప్రభుత్వపరంగా జరపడం వడ్డెరలకు తీరని కోరిక తీరిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఎస్టీలుగా వద్దానం చేరుస్తూ అసంబ్లీలో బిల్లు పాస్ చేయాలని, పార్లమెంట్ నందు కూటమి ప్రభుత్వం లో ఉన్న బి జె పి ప్రభుత్వం మద్దతు పలికి వెంటనే ఉభయ బిల్లులను ఆమోదించి ఎస్టీ లుగా చేర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో వడ్డెర కులనాయకులు మాజీ సర్పంచ్ బి. నగరాజు స్వామి, నక్క మహేష్ రెడ్డి లతోపాటు పలువురు వడ్డెర కులస్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో టీడీపీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి

- టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి, నాయకులు కార్య కర్తల మధ్య సమన్వయానికి, సమస్యల పరిష్కారానికి నిత్యం అందు బాటులో ఉంటానని టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వన్నెకుల క్షత్రియ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్ తెలిపారు. శనివారం చిత్తూరు నగరం లోని స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా టీడీపీ చిత్తూరు జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్ సి ఆర్ రాజన్‌ను దుశ్శాలవతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషక్ ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో 20 మంది ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక పిఈఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక కంటి సమస్యలు ఉన్నటువంటి వృద్ధులు పాల్గొన్నారు. ప్రతి నెల రెండవ శనివారం నాడు లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లైన్స్ క్లబ్ అడ్వైసర్ డా.ఎ.మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారు తమ నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో పాల్గొని ఉచిత వైద్యాన్ని అందుకుంటున్నారని, ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహించి ఎవరైనా కంటి శస్త్ర చికిత్సకు అర్హులవుతారు వారిని పిఇఎస్ ఆసుపత్రి వారు వారికి మెరుగైన వైద్య సేవలను అందించి వారి దీర్ఘకాలిక కంటి సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని, ఇలాంటి కార్యక్రమానికి వారి వంతు సహాయాన్ని అందించడం తమకెంతో ఆనందంగా ఉందని వారికి లయన్స్ క్లబ్ తరపున ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న 60 మందిలో 20 మంది ఉచిత శస్త్ర చికిత్సకు వైద్యులు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. వైద్య సేవలో పాల్గొన్న వారికి లయన్స్ క్లబ్ సభ్యులు పి.జి.సెల్వం వారి కుటుంబ సభ్యులు భోజన ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి చరణ్, సభ్యులు పీజీ సెల్వం, శివ, కృష్ణ మూర్తి, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** స్వతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతి వేడుకలను పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు నియోజవర్గ టిడిపి వడ్డెర సంఘం అధ్యక్షులు సుబ్రమణ్యం ఉపాధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ముందస్తుగా ఆయన చిత్రపటంలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం వడ్డెర సంఘం నాయకులు కార్యకర్తలు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల టిడిపి అధ్యక్షుడు మాధవరెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయుడు వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆయన చేసిన పోరాట ఫలితం నేడు ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు లభించాయన్నారు తద్వారా రాజకీయంగా ఆర్థికంగా వడ్డెర్లు అభివృద్ధి చెందారన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సివిరెడ్డి పోలీస్ గిరి చదల వెంకట్రెడ్డి ప్రసాద్ స్వామి గంగులప్ప కృష్ణప్ప బొట్టు శ్రీనివాసులు మోహన్ రెడ్డి సమీపతి యాదవ్ రాంబాబు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# జిలాలో 20 సూత్రాల కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి దీర్ఘకాలిక నీటి వనరులతో కుళాయి ద్వార సురక్షిత తాగునీరు ఇచ్చే లక్ష్యంతో సవరించిన డీపీఆర్‌తో జల్‌జీవన్ మిషన్ అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నారు, జిల్లా కోసం గత 5 సంవత్సరాల అస్తవ్యస్త విధానాలతో కాకుండా వనరుల సద్వినియోగం అయ్యే విధంగా స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలని అధికారులను సూచించారు. గ్రామీణ సడక్ యోజన " కింద గ్రామాలలో రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరగాల్సినటువంటి అవసరం ఉందని అధికారుల దృష్టికి తేవడం జరిగిందని అన్నారు. ఇంకా దీర్ఘకాలంగా మిగిలిపోయిన పాత పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో స్వయం సేవ గ్రూపులలోని మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలనే లక్‌పతి దీదీ లక్ష్యం నిర్దేశించుకుని వేగంగా ఆ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పీఎంఏవై కింద జిల్లాలో కేటాయించిన 80వేల గృహాలకు గాను పూర్తయిన గృహాలు 26 వేలు మాత్రమేనని అందులో పూర్తి అయిన గృహాలలో నివాస యోగ్యమైన మౌలిక సదుపాయాల కల్పన లేక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని, వాటికీ కావలసిన



మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే చర్యలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. టిడ్కోనందు 15 వేలగృహాలలో దాదాపు 80శాతం పూర్తయినా చాలా మంది లబ్దిదారులకు గృహాలను ఎందుకు తీసుకోలేదని వాటికీ సంబంధించిన వివరాలను తెలియపరచవలసినదిగా అధికారులను ఆదేశించారు. పట్టణాలలో ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటి సరఫరా కోసం తిరుపతి కార్పొరేషన్ కోసం అమృత్ 1.0కింద 2017లో కేటాయించిన నిధులకు సంబంధించిన పనులలో ఇప్పటికి పూర్తికాని పరిస్థితులున్నాయని దానికి కారణం గడచిన 5 సంవత్సరాల అస్తవ్యస్థ విధానాలన్నారు. ఇప్పుడు అమృత్ 2.0 క్రింద నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులు సద్వినియోగపరిచి గతంలో పూర్తికాని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తిరుపతి మునిసిపాలిటి నందు అమృత్ 1.0లో తాగునీటి సరఫరా కోసం 149 కోట్లు, సినరేజ్ సప్టేజ్ నిర్వహణకు 59 కోట్లు మరియు స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ కోసం 12 కోట్లు మొత్తం 220 కోట్ల విలువైన పనులు పూర్తి అయ్యాయి. తిరుపతి పట్టణంలో మొత్తం 1.58 వేల గృహాలకు గాను ఇప్పటికీ దాదాపు 35% గృహాలకు మాత్రమే సరపరా జరిగిందని మిగిలిన గృహాలకు త్వరితగతిన అమలు అయ్యేలా చూడాలని కోరారు.

**అమృత్ 2.0 ప్రతిపాదన వివరాలు...** అమృత్ 1.0లో 26.85 కోట్ల అంచనాతో 7 ఎంఎల్డీ ఎస్టీపి ఏర్పాటు పనులు 56% పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. అమృత్ 2.0 లో ఇప్పుడు 33.50 కోట్ల ప్రతిపాదనలు చేశారు, కానీ పూర్తి కాని ఎస్టీపీ పైన అనుసంధానానికి ప్రతిపాదనలు లేవనీ, ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని అమృత్ 2.0ప్రతిపాదనలు పంపమని తెలిపారు. వెంకటగిరికి అమృత్ 2.0లో ప్రజలకు నీటి సరఫరా కోసం 92 కోట్ల రూపాయిలు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, గూడూరుకు 23కోట్లు, పుత్తూరుకు 13కోట్లు, వెంకటగిరికి 11కోట్లు ప్రతిపాదనలు పంపడం జరిగిందని అధికారులు తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకం అమలులో వేగం పెంచాలని స్వయం సహాయక గ్రూపులతో అనుసంధానం అయ్యి నిర్దేశించిన లక్ష్యాలు అందుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో 20 సూత్రాల కార్యక్రమాల చైర్మన్ మాట్లాడుతూ 20 సూత్రాల అమలు అమలుపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ వినియోగం ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో ఇంకా క్యూలైన్ టికెట్ల జారీ ఎందుకు, ఆన్లైన్ సేవలు వినియోగించి టికెట్లు, టోకెన్ల జారీకి భక్తులకు క్యూలలో వేచిచూసే విధానంకు స్వస్తి పలకాల్సిన అవసరముందన్నారు. గడచిన 5 సంవత్సరాలలో వందలాది కోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణంతో తిరుపతి నగర పాలక సంస్థ నిర్వహణ అస్తవ్యస్తం చేశారు. దీనిపైన మునిసిపల్ అధికారులను పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొరమీనుగుంట, పూలవాని గుంట ఆక్రమణ పైన అత్యున్నత న్యాయస్థానాలు ఇచ్చిన ఉత్తర్వులు ఎందుకు అమలు కావడం లేదని, దాని పైన చర్యలకు ఆదేశించామన్నారు. తిరుమల వేంకటేశ్వర స్వామివారి నిధుల దుర్వినియోగంపై మున్సిపల్ కార్పొరేషన్‌ను అడ్డుపెట్టుకొని అవినీతి ప్రణాళికలు వేసిన వారిపైన ఎలాంటి చర్యలు లేవని, ఇటువంటి అనైతిక విధానాలను వెంకటేశ్వర స్వామి వారు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, టీటీడీ బోర్డ్‌మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం, సంబందిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఐఐఐటీ-శ్రీసిటీ ఘనంగా స్నాతకోత్సవం

**ముఖ్య అతిథిగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ స్నాతకోపన్యాసం**

**298 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం**



**తడ (శ్రీసిటీ), మేజర్‌న్యూస్:** ఐఐఐటీ-శ్రీసిటీ 2024 స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 298 మంది విద్యార్థులకు ఐఐఐటీ-శ్రీసిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.వి.కార్తికేయన్ పట్టాలను ప్రదానం చేశారు. ఐఐఐటీ-శ్రీసిటీ ఛైర్‌పర్సన్, జోహో కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ శ్రీధర్ వెంబు వర్చువల్‌గా సమావేశానికి అధ్యక్షత వహించగా, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ముఖ్య అతిథిగా ఆన్లైన్ ద్వారా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, క్యాటర్‌పిల్లర్ టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ భువన్ ఆనందకృష్ణన్, ఎ .డబ్లయు. ఎస్. ఇండియా చీఫ్ టెక్నాలజిస్ట్ శాలినీకపూర్ తదితర సెనేటర్లు పాల్గొన్నారు. ప్రొఫెసర్ కార్తికేయన్ 2023-24 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను సమర్పించారు. విద్యా, పరిశోధన, క్రీడా రంగాలలో తమ సంస్థ సాధించిన విజయాలను వివరించారు. హాకథాన్, వర్క్‌షాప్‌లు, వింటర్ స్కూల్ వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఆధునిక నైపుణ్యాలు అందించడాన్ని ప్రస్తావించారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంలో ప్రావీణ్యాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని, క్యాంపస్ విద్యా సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేస్తోందని తెలిపారు. డాక్టర్ శ్రీధర్ వెంబు పట్టభద్రుల విజయాలను అభినందిస్తూ, విజ్ఞాన సముపార్జన దశ నుంచి సమాజానికి, దేశానికి సేవచేసే స్థితికి ఎదగాలని సూచించారు. ఈ పోటీ సమాజంలో తమ వృత్తి నైపుణ్యాన్ని వృద్ధి పరచుకుంటూ, పట్టభద్రులు 'వికసిత్ భారత్‌ఏ 2047' లక్ష్యాల దిశగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని ప్రేరేపించారు. డాక్టర్ ఎస్. సోమనాథ్ తన ప్రసంగంలో మనిషి విజయాం సాధించాలంటే ఆసక్తి, నిబద్ధత, ప్రావీణ్యం, సంకల్పం, ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం వంటి ఆరు ముఖ్య లక్షణాలు అవసరమని వివరించారు. వినయం, నిజాయితీ, సమగ్రత ఇత్యాదులు, వృత్తిపరంగా మరియు వ్యక్తిగత జీవితంలో ఎంతో అవసరమని గుర్తు చేశారు.

ఐఐఐటీ- శ్రీసిటీ, ఇస్రో మధ్య భవిష్యత్ సహకారాలు ఉండగలవన్న ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఒక ఉమ్మడి పరిశోధన విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. సమాజ వికాసానికి పట్టభద్రులు వృత్తిపరంగా, తమవంతు కృషి చేయాలని ఉద్బోధించారు. ఈ స్నాతకోత్సవంలో ఐదుగురికి పీహెచ్.డి, ఇద్దరికి ఎం.ఎస్., ఇద్దరికి ఎం.టెక్., 289 మందికి బీటెక్ పట్టాలను ప్రదానం చేశారు. కంప్యూటర్ సైన్స్ మరియు ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాల్లో ప్రత్యేక ప్రతిభ కనపరచిన విద్యార్థులు ఈ జాబితాలో ఉన్నారు. బీటెక్ విభాగంలో మొదపా మోహన్ సాయికృష్ణ (కంప్యూటర్ సైన్స్), దాచర్ల శ్రీజ (ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్) బంగారు పతకాలను అందుకున్నారు. స్నాతకోత్సవ కార్యక్రమంలో పట్టభద్రులు తమ ఉపాధ్యాయులను ముఖాముఖిగా కలుసుకొని, స్నేహితులు, జూనియర్లను ఆత్మీయంగా కలిసి గత స్మృతులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం పట్టభద్రులందరిలో ఒక మధుర జ్ఞాపకాన్ని మిగిల్చింది.



# మోటార్ సైకిళ్ల దొంగలు అరెస్టు

**18లక్షల విలువ చేసే 9 మోటార్ సైకిళ్లు స్వాధీనం**

**ఇద్దరు అరెస్ట్, ఒకరు పరారీ**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ల చోరీకి పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ 18లక్షల విలువ చేసే 9 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకోవడం



జరిగిందని నాయుడుపేట అర్బన్ సీఐ బాబి తెలియజేశారు. నాయుడుపేట పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మోటార్ సైకిల్ చోరీ దొంగల వివరాలను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ల చోరీపై అందిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో శనివారం శ్రీనివాసపురం ప్రాంతంలో ఇద్దరు యువకులు అనుమానస్పదంగా సంచరిస్తుండడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా మోటార్ సైకిళ్ల చోరీకి పాల్పడుతున్న ముఠా సభ్యులుగా గుర్తించడం జరిగిందన్నారు. పట్టుబడిన వారు పట్టణంలోని అమరాగార్డెన్‌కు చెందిన సమీఉల్లా, తమిళనాడు ప్రాంతానికి చెందిన అర్జున్‌లుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరి వద్ద నుంచి 9 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ చోరీలలో మరో నిందితుడిగా ఉన్న తమిళనాడు ప్రాంతానికి చెందిన రమేష్ పరారీలో ఉన్నాడని అతని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహన దారులు తమ వాహనాల పట్ల జాగ్రత్తలు పాటించి చోరీల నియంత్రణకు సహకరించాలన్నారు. ముఖ్యంగా వీల్ లాక్‌ను వినియోగించడం ద్వారా చోరీలను కొంత వరకు నియంత్రించ వచ్చునని తెలియజేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## విద్యార్థులకు సాంప్రదాయాలపై అవగాహన అవసరం

**- హార్వర్డ్ స్కూల్ కరస్పాండెంట్ భాస్కర్ నాయుడు**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నేటి తరం విద్యార్థులకు హిందూ సాంప్రదాయాలు, పండుగలపై అవగాహన అవసరమని హార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. శనివారం నగరం లోని స్థానిక రామ్ నగర్ కాలనీ నందుగల ఫార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభను కనబరిచారు. అనంతరం హార్వార్డ్ స్కూల్ కరస్పాండెంట్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు ఆంగ్ల సంప్రదాయాలకు అలవడుతున్నారని, వారికి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలపై అవగాహన అవసరమని, అందులో భాగంగానే పాఠశాలలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తదనంతరం పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లితండ్రులు ఇతరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**కార్వేటినగరం(మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న లక్ష్మీ నరసింహ విద్య సంస్థలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భోగి మంటలు రంగుల రంగవల్లులు గొబ్బెమ్మలతో పాఠశాల ముంగిట పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వివిధ రకాల వేషధారణలో అల్లరించారు ఈ వేడుకల్లో కళాశాల డైరెక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక మన సంక్రాంతి పండుగ ఈ దినం మన సంక్రాంతి లక్ష్మీని మన జీవితంలో ఆహ్వానించి అందరి జీవితాల్లో ప్రపంచమంతా వెలుగు నింపాలని కోరారు డైరెక్టర్ ధనం జయ రెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయాలకు పుట్టినిల్లు మన దక్షిణ భారతదేశం అని తెలిపారు విద్యార్థులు ముగ్గులు పోటీలు సాంస్కృతి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిషోర్, వేణుగోపాల్ శ్రీను శరవణ, జమున, నరేష్ పద్మనాభం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలు పరిష్కరించండి



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** పట్టణంలో వీధి వర్తక వ్యాపారస్తులకు స్థలాలు కేటాయించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని వారి స్వగృహంలో చర్చించడం జరిగిందని. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏఐటీయూసీ కార్యదర్శి వైఎస్ మణి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి. రాధాకృష్ణ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్యలు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రధానంగా కాళహస్తి పట్టణంలో వీధి వర్తక వ్యాపారులు చాలామంది జీవనం సాగిస్తున్నారని వారికి 2014 వీధి వర్తక వ్యాపార చట్టం అమలు కావడం లేదని. వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని. 30 మంది షాపులు తొలగించడం జరిగిందని వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలని కోరారు. కాళహస్తి పట్టణంలో ఉన్న వీధి వర్తక వ్యాపారస్తులకు స్థలాలు కేటాయింపు విషయమై స్థానిక నాయకులకు చెప్పి వెంటనే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలని ఆదేశించడం జరిగింది.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం, మేజర్న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడుగా గురవారెడ్డి

**ఎస్ఆర్ పురం మేజర్న్యూస్:** చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎస్ఆర్ పురం మాజీ జెడ్పిటిసి పిళ్ళారి కుప్పం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ వైఎస్ఆర్సిపి నాయకుడు గురవారెడ్డిని నియమించినట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురవారెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి తనకు ఉపాధ్యక్షుడు ఇచ్చిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని, జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తా అని గ్రామ స్థాయిలో కార్యకర్తలను ఉత్తేజపరిచి పార్టీ విజయానికి పునాదులు వేస్తామని అన్నారు. తనకు పదవి కేటాయించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ఎంపీ కే లక్ష్మణ్



**తిరుమల, మేజర్న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ ఎంపీ కే లక్ష్మణ్ దర్శించుకున్నారు. వైకుంఠ ద్వాదశి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించంగా ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల లక్ష్మణ్ మాట్లాడుతూ%ౌ%.వైకుంఠ ద్వాదశి రోజున స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తిరుపతిలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని విచారం వ్యక్తంచేశారు. ఆరు మంది భక్తులు చనిపోవడం హృదయాన్ని కలచివేసిందన్నారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బాధితులను అన్ని విధాలా ఆదుకోవడాన్ని స్వాగతిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి న్యాయ విచారణకు ఆదేశించారని గుర్తు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని టీటీడీకి సూచనలు సూచించారు. ప్రయాగ్ రాజ్ లో జరగనున్న కుంభమేళాకు అక్కడి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోందన్నారు.



## తిరుమలలో రోజా నో పొలిటికల్ స్పీచ్

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి ఆర్కే రోజా దర్శించుకున్నారు. వైకుంఠ ద్వాదశి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల రోజా మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## పాడిరైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం-ప్రభుత్వ విప్ థామస్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** పాడి రైతులను ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ వెల్లడించారు. శనివారం వెదురు కుప్పం మండలం చవనాపల్లి గ్రామంలో పల్లె పండుగ సందర్భంగా గోకులం షెడ్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతులు పడుతున్న కష్టాలను గతంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తించి గోకులం షెడ్ లను మంజూరు చేయించడం జరిగిందని, కానీ వైసిపి ప్రభుత్వం మంజూరైన షెడ్లలకు బిల్లులు చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. రాష్ట్రంలో తిరిగి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే పాడి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో గోకులం షెడ్లను ప్రవేశపెట్టి నిధులను మంజూరు చేయడం హర్షింపదగ్గ విషయం అన్నారు. ప్రతి పాడి రైతు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి ప్రధాన ఉద్దేశం అని అన్నారు. వెదురుకుప్పం మండలంలో 23 గోకులాల షెడ్డులను మొదటి విడతగా మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన గోకులం షెడ్లను రైతులు నిర్మించుకొని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రైతులు గోకులాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో అమర్నాథ్, ఏపీవో ఇందు, జీడీ నెల్లూరు జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్,మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు పోటుగారి గంగయ్య, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలలో కోడిపందాలు, పేకాట, ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**తడ మేజర్న్యూస్:** సంక్రాంతి పండగను పురస్కరించుకొని తడ మండల పరిధిలోని గ్రామాలు, శివార్లు మరియు ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని, ఎవరైనా ఈ కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు తోడ్పడినా, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని తడ ఎస్సై కె కొండప్ప నాయుడు స్పష్టం చేశారు. సంక్రాంతి పండగ సంప్రదాయాలకు ప్రతీక. దాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలి. కానీ కోడి పందేలు, జూదాలు వంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సమాజాన్ని దెబ్బతీయడం మాత్రమే కాదు, ఎన్నో కుటుంబాల జీవితాలను నాశనం చేస్తాయి. మన యువత ఈ అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలి"లి అని ఎస్సై పేర్కొన్నారు. తడ మండలంలోఎక్కడైనా కోడి పందేలు నిర్వహించినా, పందేల నిర్వహణకు స్థలాలు లేదా భూములు ఇచ్చినా, జూద క్రీడలు నిర్వహించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. జూదాలు యువతను ఒడిదుడుకులకు గురిచేస్తాయి. కొందరు యువకులు జూదాలకు బానిసలై కోర్టు కేసుల్లో ఇరుక్కొని తమ భవిష్యత్తును దెబ్బతింటున్నారు. ఉద్యోగాల కోసం, పాస్పోర్టు కోసం దరఖాస్తు చేసే సమయంలో కేసులు అడ్డంకిగా మారతాయి. అలాంటి పరిస్థితుల్లో యువత జీవితాలు అధోగతికి వెళ్లే ప్రమాదం ఉంది అని తెలిపారు. ఎక్కడైనా కోడి పందేలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారాన్ని తెలిపాలని కోరారు.

## సిఎన్ఆర్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**గుడిపాల, మేజర్న్యూస్:** స్థానిక సీఎన్ఆర్ విద్యా సంస్థలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల మొత్తం పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి విద్యాసంస్థల అధినేత లోకేష్ రెడ్డిమాట్లాడుతూ మన దేశ సంస్కృతి ,సంప్రదాయాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. గాలిపటాలు, ఎగురవేసి విద్యార్థులు పొంగళ్ళు పెట్టారు. గొబ్బెమ్మ పాటలు, భోగిమంటలు, హరిదాసు వేషధారణ, గంగిరెద్దుల వేషము, సోది చెప్పేవారు, బుడబుడకల వారి నాటకాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులతో విద్యార్థులను అలరించాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పలు రకాలైన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర, ప్రధాన ఉపాధ్యాయురాలు సుధా, అధ్యాపకులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ...

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను తిరుపతి మంగళం తిరుమలానగర్ పంచాయతీకి చెందిన వైయస్సార్ సిపి నాయకులు గుండ్రాజు శివశంకర్ రాజు, శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక మంచి మంచి కథనాలు అందిస్తూ, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక సంస్థకు, పాఠకులకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే థామస్ చే తెలుగుదేశం పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం చవనాపల్లి గ్రామంలో శనివారం ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ చే తెలుగుదేశం పార్టీ క్యాలెండరు ను ఆవిష్కరించారు. దిగు పల్లాలు గ్రామ కమిటీ బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే థామస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోహన్ మురళి, లోకనాథ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జై చంద్రారెడ్డి గంగయ్య, గుణశేఖర్, సునీల్, వరప్రసాద్, ముని చంద్రారెడ్డి, కుమార్, వర్మ తదితరులు పాల్గొన్నారు.



## చిత్తూరు జిల్లా క్రియాశీల కార్యదర్శి గా ... కుప్పయ్య

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యదర్శి గా ఎస్ఆర్ పురం లోని సికే పురం గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు కుప్పయ్యను నియమించినట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కుప్పయ్య మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి తనకు ఉపాధ్యక్షుడు ఇచ్చిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని, జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తా అని గ్రామ స్థాయిలో కార్యకర్తలను ఉత్తేజపరిచి పార్టీ విజయానికి పునాదులు వేస్తామని అన్నారు. తనకు పదవి కేటాయించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## యూరియా కోసం రైతుల అవస్థలు

**ఏర్పేడు మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామంలో యూరియో కోసం రైతులు పడి కాపులు కాస్తున్నారు. రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.



## ఘనంగా ప్రారంభమైన జూనియర్ మిస్టర్ ఇండియా పోటీలు..




**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఇండోర్ సిటీ లేక్ వ్యూ గార్డెన్ నందు "గోల్డెన్ ఇండియా బాడీ బిల్డింగ్ ఫెడరేషన్'' ఆధ్వర్యంలో.. "జూనియర్ మిస్టర్ ఇండియా"పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతికి చెందిన ఆ సంస్థ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మిస్టర్ ఇండియా బాడీ బిల్డింగ్ మెన్ ఫిజిక్ ఉమెన్ ఫిజిక్ మాస్టర్స్ బాడీ బిల్డింగ్ కేటగిరీల పోటీలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి పోటీదారులు వందల సంఖ్యలో పాల్గొనడం జరిగింది అన్నారు.గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేయడానికి మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి విజి బాబు,చైర్మన్ మోహన్ సింగ్ రాథోడ్,సంతోష్ సింగ్ చోప్రా,ధూపేంద్ర సింగ్ పాలంకి,రితీష్ వీరాంగ్ శివశంకర్ ఠాకూర్,చంద్రబాన్ సింగ్ సోలంకి,యుగేందర్,ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా ఎస్ వి.శివప్రసాద్,జి. శ్రీహరి,టిఏ. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన చూసి ఓర్వలేకే వైసీపీ ఏడుపు

### -ఇకనైనా జగన్ శవ రాజకీయాలు మానుకోవాలి
### -టిడిపి నాయకురాలు మమత స్పష్టీకరణ

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం ప్రజా రంజకంగా పరిపాలిస్తున్న ప్రజాపాలన చూసి ఓర్వలేకే.. వైసీపీ అధినేత,పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి నుండి నాయకుల వరకు పెడ బొబ్బలు పెడుతున్నారని ముత్యాల రెడ్డి పల్లి మాజీ సర్పంచ్, టిడిపి నాయకురాలు మమత మండిపడ్డారు. శని వారం మీడియాతో ఆమె మాట్లాడుతూ..జూన్ 12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి..రాష్ట కోసం అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం,యువత భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతూ, ఎన్నో కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తున్న గొప్ప వ్యక్తి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.అలాంటి మహోన్నత వ్యక్తిపై ఈనెల 8వ తేది రాత్రి వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లో తొక్కిసలాటలో ప్రమాదవశాత్తు మర ణిస్తే.. దానిని సైతం ప్రభుత్వానికి అంటగట్టి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుపై వైసీపీ మూకలు దాడి చేయడం దరిద్రంగా ఉంద న్నారు. వీరి బతుకులు మొత్తం శవ రాజకీయాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఛీత్కరించారు.ప్రమాదం జరిగిన మరుసటిరోజే.. ముఖ్యమంత్రి అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న క్షతగాత్రులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగిందన్నారు.అంతటితో ఆగకుండా..మరణించిన వారి యొక్క ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల పరిహారం అందజేయడం జరిగింది అన్నారు.గాయపడిన వారికి రెండు లక్షల నుంచి ఐదు లక్షల వరకు ఇవ్వడమే కాకుండా..వారికి వైకుంఠ ఏకాదశి రోజున గౌరవప్రదమైన దర్శనం చేయించి,వారి స్వస్థలాలకు వాహనాల ద్వారా గమ్యం చేర్చడం జరిగిందని అన్నారు.అదే రోజు సాయంత్రం బాధితులను పరామర్శ పేరుతో వచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన నీచమైన పనిని రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజలు చూసి అసహ్యించుకున్నారని ఛీత్కరించారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో ఎంతమంది వైసీపీ నాయకుల అరాచకాలకు బలయ్యారు?ఒక్కరోజు కూడా అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి పరామర్శించిన పాపను పోలేదు. ఇప్పుడు రాష్ట్ర ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన సందర్భంలో..ప్రజలు గుర్తుకొచ్చారా?అని నిలదీశారు. చేయాల్సిన పాపాలన్నీ ఐదేళ్లలో చేసి.. ఈరోజు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు నీతి సూక్తులు జగన్మోహన్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రజల సంక్షేమం,భద్రతే ముఖ్యంగా భావించి పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం గురించి రాష్ట్ర ప్రజలు మొత్తానికి తెలుసని,ఆ విషయం గమనించి ఇకనైనా నిజాయితీగా రాజకీయాలు చేయాలని వైసిపి నేతలకు అలాగే మాజీ ముఖ్యమంత్రి జగన్ కు హితవు పలికారు.



## మినీ గోకులం షెడ్డును ప్రారంభించిన ప్రభుత్వ విప్ థామస్

కార్వేటి నగరం (మేజర్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మినీ గోకులం షెడ్డులను గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కార్వేటి నగరం మండలం ఎర్రమరాజు పల్లి గ్రామంలో మినీ గోకులం షెడ్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి. ఎం థామస్ ప్రారంభించారు. అనంతరం మండలంలో ఎంపీ నిధులతో ఏర్పాటుచేసిన బస్ షెల్టర్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ మండల ఎంపీడీవో చంద్రమౌళి మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ బిజెపి పార్టీ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## గువ గూళూరు దళిత వాడలో పండుగ వాతావరణం

### సిమెంట్ రోడ్లు, గోకులం షెడ్ ల ప్రారంభం

**నగరి మేజర్ న్యూస్ :** నగరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం గా, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ రు. 14.40 లక్షల తో నిర్మించిన సిమెంట్ రోడ్డు, రు. 2.30 లక్షల వ్యయం తో నిర్మించిన మినీ గోకులం షెడ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది..ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిచిన లినగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గ్రామాల్లో ప్రజా సమస్యలపై ద్రుష్టి పెట్టారు. గత పాలనలో నిర్లక్ష్యం కు గురైన గ్రామీణ రోడ్లు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి ప్రజల సమస్యలు తీరుస్తుండడంతో ప్రజలు ఆనందంతో పండుగ వాతావరణం లో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కి స్వాగతం పలుకుతూ ధన్యవాదములు తెలియజేస్తున్నారు.. శనివారం పుత్తూరు రూరల్ మండలం ఎగువ గూళూరు దళిత వాడ నందు రు.14.40 లక్షల తో నిర్మించిన సిమెంట్ రోడ్డు ను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గారు ప్రారంభించారు. గ్రామ ప్రజలు కొత్తగా వేసిన సిమెంట్ రోడ్డు పై ముగ్గులు వేసి ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు.. అనంతరం రు. 2.30 లక్షలతో గోకులం షెడ్ ను ప్రారంభించారు.





## ఘనంగా టీడీపీ జిల్లా అధ్యక్షులు సీ ఆర్‌రాజన్ జన్మదిన వేడుకలు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, ఏపీ వన్యకుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సీ.ఆర్.రాజన్ జన్మదిన వేడుకలు శనివారం చిత్తూరు టీడీపీ జిల్లా కార్యాలయం లో టీడీపీ జిల్లా నాయకులు అద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొని, సీ.ఆర్.రాజన్ కు పుష్పగుచ్చాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా వాణిజ్య విభాగ కార్యానివాహక కార్యదర్శి గోపాల్, వన్నె కుల సంఘం నాయకులు విజయ్ కుమార్ , ఉదయ్ కుమార్, దేవరాజ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు గౌడ్

**నాయుడుపేట రూరల్, మేజర్‌న్యూస్:** నియామక పత్రం అందజేసిన జాతీయ బీసీ సంక్షేమ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, బీసీల సమస్యల పట్ల పోరాడి వారి అభివృద్ధి కొరకు కృషి చేస్తాను: వెంకటేశ్వర్లు గౌడ్. తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మండలానికి చెందిన జడపల్లి వెంకటేశ్వర్లు



గౌడ్‌ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య శనివారం నియామక పత్రం అంద జేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ నందు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావే శంలో జాతీయ బీసీ సంక్షేమ అధ్యక్షులు, బీజేపీ ఎంపీ,ఆర్ కృష్ణయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. బీసీల అభివృద్ధికి కూటమిప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రముఖ స్థానం కల్పించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్య ల పరిష్కార సాధన దిశగా కృషి చేస్తామన్నారు. అనంతరం వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిం చినందుకు రుణపడి ఉంటానన్నారు. జిల్లాలో బీసీ సమస్యలపై పోరాడతానని తెలిపారు. ఏ ఒక్క బీసీ సోదరుడికి కష్టం వచ్చినా తాము అండగా నిలబడ తామన్నారు. బీసీ సమావేశాలు ఏర్పరిచి అందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి.. సంఘటితమై బీసీ సంక్షేమ సంఘం లక్ష్య సాధన దిశగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జ్ నూకాలమ్మ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరావు తిరుపతి జిల్లా ఇంచార్జి లక్ష్మీ ప్రసన్న, తిరుపతి అధ్యక్షుడు తురకా అమర్నాథ్,జిల్లా ఉపాధ్యక్షుడు అట్ల చెంచయ్య, ప్రధాన కార్యదర్శి జగన్నాథం, తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి రామారావు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా మండల కన్వీనర్‌గా హరనాథ్ రెడ్డి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా పాదర్తి



హరనాథ్ రెడ్డిని రెండవసారి ఎంపిక చేయడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ ఆదేశాల మేరకు మండల పార్టీ కన్వీనర్‌గా కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు పార్టీలో కష్టపడి పనిచేసిన దానికి పాదర్తి హరనాథరెడ్డికి రెండవసారి పార్టీ కన్వీనర్‌గా అందలం ఎక్కించింది. తనపై నమ్మకం ఉంచి రెండవసారి మండల పార్టీ కన్వీనర్‌గా అవకాశం కల్పించిన మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తానని తెలియజేశారు.

## టీటీడీ చైర్మన్‌తో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఘటనలో గాయపడిన బాధితులకు టిటిడి ఆర్థిక సహాయం అందించడం జరి గింది. టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు అందించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. శాసన సభ్యులు టీటీడీ బోర్డు మెంబర్లు పాల్గొన్నారు. మృతి చెందిన భక్తులు కుటుంబాలకు నేరుగా బోర్డు సభ్యులు వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్గ్రేషియా అమౌంట్‌ను అందించనున్నారని తెలిపారు.



## వైసీపీ పట్టణ అధ్యక్షుడిగా కలికి మాధవరెడ్డి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షుడిగా కలికి మాధవ రెడ్డిని కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. మాధవరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నాయుడుపేట పట్టణ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మాజీశాసన సభ్యులు కిలివేటి సంజీవయ్యకు పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధ్యక్ష కాకాని గోవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలో పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తానని తెలి యజేశారు. పార్టీలో కష్టపడి పని చేసే వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు.



## విశాఖ ఉక్కు,ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు : కేంద్ర మాజీ మంత్రి




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు..ఆంధ్రుల హక్కు అలాగే ప్రత్యేక హోదా కూడా ఆంధ్రుల హక్కు అని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆనాడు విశాఖ ఉక్కు కోసం రైతులు తమ ప్రాణాలతో సమానంగా భావించే భూములను 25వేల ఎకరాలు త్యాగం చేసి విశాఖ ఉక్కు కర్మాగారానికి ఇవ్వడం జరిగింది అన్నారు. అలాంటి ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరుగుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కావచ్చు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కావచ్చు నోరు మెదకపోవడం బాధాకరమన్నారు. తాజాగా ఎనిమిదో తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి మోడీ పర్యటన సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడిన విధానం తనను కలచివేసింది అన్నారు. ప్రధానిని చూస్తే ఎందుకు అంత భయం అని ప్రశ్నించారు. 45 ఏళ్ల రాజకీయ అనుభవం, గతంలో 14ఏళ్లు, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇంత అనుభవం ఉండి చంద్రబాబు అంత మెత్తగా మోడీతో వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్రానికి ఏమి అవసరమో నిలబెట్టి బెదిరించి అడిగి తీసుకునే స్థాయిలో ఉండి ఎందుకు మోకరిల్లడం అని వాపోయారు. అదే టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత నందమూరి తారకరామారావు అయి ఉంటే చొక్కా పట్టుకుని నిలదీసేవాడని, ఆ మాత్రం ధైర్యం నీకెందుకు లేదు చంద్రబాబు అంటూ మండిపడ్డారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సందర్భంలో..అప్పటి ప్రధాన మంత్రులు పీవీ నరసింహారావు కావచ్చు,తర్వాత వచ్చిన మన్మోహన్ సింగ్ కావచ్చు..ఆంధ్ర రాష్ట్రానికి ఏమి కావాలన్నా ధైర్యంగా నేను వారిని నిలదీసి అడిగేవాడిని. ఆ ధైర్యం చంద్రబాబుకు ఎందుకు లేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై కమ్యూనిస్టు పార్టీలు సైతం ధైర్యంగా గళం విప్పుతున్నారు. 43 సంవత్సరాల ప్రస్థానం కలిగిన టిడిపి అధినేతగా నువ్వెందుకు ఆ మాత్రం సాహసం చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఇంతఅన్యాయం జరుగుతుంటే ఏ ఒక్కపార్లమెంట్ సభ్యుడు, మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడకపోవడం చాలా బాధాకరమన్నారు. నిన్నటి రోజున తిరుపతి బైరాగిపట్టెడలో జరిగిన భక్తుల మృతికి కారణం..టిటిడి అధికారులు, పోలీసుల మధ్య సమన్వయ లోపమే అని స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారి లడ్డూలో ఆవు కొవ్వు కలిసిందని విచారణ చేస్తున్నారు. ఇప్పటివరకు ఆవు ఏమైందో..ఆ కొవ్వు ఏమైందో ఎవరూ ఇంతవరకు చెప్పలేదని హాస్యమాడారు. ఇప్పటికైనా టీటీడీ పాలకమండలి కానీ అధికారులు కానీ వాస్తవాలు గ్రహించి,దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి,మించిల తేజోవతి, రవి, మునిశోభ,రావణ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డిపాలెం అంగన్వాడి కేంద్రంలో సంక్రాంతి సంబరాలు



**వాకాడు మేజర్ న్యూస్:** వాకాడు మండలం వెంకటరెడ్డి పాలెంలోని అంగన్వాడి కేంద్రంలో కోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ముని కుమారి ఆదేశాల మేరకు ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అంగనవాడి టీచర్ చెన్నమ్మ అంగన్వాడి కేంద్రం ప్రాంగణంలో పండుగ కళ వచ్చేలా అందంగా ముగ్గులు వేయించడం జరిగింది. పిల్లలకు సంక్రాంతి పండుగల ఆవశ్యకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయమ్మ సుధమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తొక్కిసలాటకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోండి

### బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా గోవిందనామ స్మరణతో మార్మోగాల్సిన తిరుపతి క్షేత్రం మృత్యు ఘోషతో విలవిలలాడింది. చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం వచ్చిన భక్తుల్లో ఆరు మంది చనిపోవడం చాలా బాధాకరం. ఇప్పటికే మా బిసివై పార్టీ తరుపున మృతుల కుటుంబాలకు రూ.50 వేలు లెక్కన ఆర్థిక సాయం కూడా చేశాను. అయితే ఇలాంటి ఘటనలు పునరావృతం కూకుండా ఉండాలంటే శాశ్వతమైన కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వెంటనే తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలిని రద్దు చేస్తే తిరుమల శ్రీవారి భక్తుల్లో మీ పాలన పట్ల విశ్వాసం పెంచిన వారవుతారు. మీ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజునే తిరుమలకు వచ్చిన మీరు తిరుమల నుంచే పాలనా పరమైన ప్రక్షాళన ప్రారంభిస్తానని ప్రకటించిన విషయం మీకు ఎరుకే. మీ వ్యాఖ్యలు విన్న మాతో పాటు రాష్ట్ర ప్రజలు కూడా చాలా సంతోషించారు. కానీ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలిని ప్రకటించిన సందర్భంలో ప్రక్షాళన అనేది కేవలం మీ మాటలకు మాత్రమే పరిమితమైందని అర్ధమైంది. గతంలో ప్రభుత్వం మీద విమర్శలు చేసిన మీరు ఇప్పుడు అదే పంథాను కొనసాగిస్తున్నారు. ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి, పరిపాలనా అనుభవం ఉన్నటువంటి వారికి కాకుండా కార్పొరేట్లు, రాజకీయ నాయకులకు మీరు టిటిడి బోర్డులో స్థానం కల్పించారు. గత వైసిపి ప్రభుత్వంలో బోర్డు సభ్యులుగా ఉన్న వారినే మళ్లీ మీ కూటమి ప్రభుత్వంలోనూ బోర్డు సభ్యులుగా నియ మించారు. కళంకితులను టిటిడికి దూరంగా



ఉంచాలని గతంలో మీరు అనేక సందర్భాల్లో డిమాండ్ చేశారు. కానీ అధికారంలోకి వచ్చాక మీరు మళ్లీ అలాంటి కొందరు కళంకితులకే బోర్డులో స్థానం కల్పించారు. కనీసం బోర్డు సమావేశాలకు కూడా వచ్చేందుకు వీలు దొరకని, తీరిక లేని వ్యక్తులను మీరు బోర్డులో సభ్యులుగా నియమించారు. టిటిడి ఛైర్మన్ ఎంపికలోనూ మీరు తీసుకున్న నిర్ణయం ఆపేక్షణీయమైనది. టిటిడి ధర్మకర్తల మండలి ఏర్పాటు సమయంలో కొన్ని సంస్కరణలు కూడా తీసుకు రావాల్సిన బాధ్యత మీ ప్రభుత్వంపై ఉంది. బోర్డులో సభ్యత్వం ఉన్నంత కాలం తిరుపతి లేదా తిరుమలలో నివాసం ఉంటామని హామీ పత్రం తీసుకున్న తరువాతే బోర్డు నియామకం చేయాలి. అప్పుడే మీ పాలన పట్ల, మీరు ఇచ్చిన హామీల పట్ల ప్రజల్లో, తిరుమల శ్రీవారి భక్తుల్లో విశ్వాసం పెరిగేందుకు అవకాశం ఉంటుంది. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, ఆధ్మాత్మికతకు తూట్లు పొడిచే నిర్ణయాలు తీసుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు.